తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్ మహబూబాబాద్

ఆదివారం 22 మార్చి 2026 | పేజీలు - 8






## భద్రకాళి మాడవీధుల నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ

**కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక చొరవ**

**హనుమకొండ ప్రతినిధి మార్చి 21 (జనం సాక్షి) :** ఓరుగల్లు ఆరాధ్యదైవం భద్రకాళి దేవాలయ అభివృద్ధి కోసం, మాడవీధుల నిర్మాణం నిమిత్తం తమ స్థలాలను స్వచ్ఛందంగా అప్పగించిన 17 నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలను కుడా కార్యాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ కలెక్టర్ ఌ కుడా వైస్ ఛైర్మన్ ఛాహత్ బాజ్ పేయి కలిసి పంపిణీ చేశారు. కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ అభివృద్ధి నగరాభివృద్ధిలో అత్యంత కీలకమని, మాడవీధుల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులకు తక్షణమే గృహ వసతి కల్పించాలనే పట్టుదలతో ఈ ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. మాడవీధుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్వాసిత కుటుంబాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, వారికి మెరుగైన వసతులు కల్పిస్తామని, ఆధ్యాత్మిక నగరిగా వరంగల్‌ను తీర్చిదిద్దడంలో ఇదొక గొప్ప ముందడుగని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించిన బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, కుడా ఆధ్వర్యంలో మాడవీధుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- కిలా వరంగల్ ఈద్గా వద్ద ప్రార్థనలు
- పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ కిలా వరంగల్ ఈద్గా వద్ద మంత్రి సురేఖ తోపాటు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి శనివారం ప్రార్థనలు నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో



## ఉత్తరాఖండ్ ఏఐ ఛాంపియన్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న కలెక్టర్

వార్త మెయిన్ 7లో

## లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు..

- అసంపూర్తిగా ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం
- పట్టించుకోని అధికారులు



వార్త మెయిన్ 7లో

## కన్నప్రేమకు కరువై..

- పత్తి చేనులో పసికందు

వార్త మెయిన్ 7లో



## ఉప్పరపల్లిలో సైడ్ డ్రైనేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజీల పునరుద్ధరణ పనులను గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్ లు శనివారం ప్రారంభించారు.రానున్న వర్షాకాలంలో గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా మట్టితో కూరుకుపోయిన సైడ్ డ్రైనేజీలను జెసిబి సహాయంతో తీయించారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల ఉన్న సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారంను తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొల్లూరి మల్లయ్య, కుక్కల మమత సాంబరాజు, అనిల్, బిక్షపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన పాపయ్యపేట సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట, మార్చి 21 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ పరామర్శించారు.మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని నాయకపోడు కాలానికి చెందిన పత్తిరి కుమార్ అనారోగ్యంతో మరణించాడు. శనివారం అతని మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మొర్రి కట్టయ్య, ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు మరాఠి కట్టయ్య, వీరస్వామి, బానోతు దేవ్ సింగ్, భూక్యా రవీందర్, లక్ష్మయ్య, మహేందర్, సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 23న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పార్టీ నేతలు భారీగా హాజరై విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హామీల అమలులో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, యువతకు స్కూటీలు, ఉద్యోగ అవకాశాలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాలవద్దచేరి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక శుభాకాంక్షలు



**మహాదేవపూర్ ,(జనంసాక్షి) :** మహదేవపూర్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు ఈద్గలవద్ద హాజరై మజీద్ కమిటీ అధ్యక్షులకు మైనార్టీ సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కొరకు వెళ్లే క్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు ఈ యొక్క తక్బీర్ శ్లోకాన్ని చిన్న పెద్ద పిల్ల పాపలు అందరూ పట్టిస్తూ ఈద్గాలకు వెళ్లే దారులన్నీ యొక్క తగ్గుబీర్ తో మారుమోగడం జరిగింది. మహాదేవపూర్ పలిమెల, కాలేశ్వరం మండలాలు ఘనంగా ఈదుల్ ఫితర్ నమాజ్ ను ఆచరించి రంజాన్ వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది. వందలాది ముస్లిం లు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన, అనంతరం అల్లా యొక్క ఆశీర్వాదం కొరకు దువా అనంతరం పవిత్ర రంజాన్ వేడుకలు ముగియడంతో ఈద్ ముబారక్, అలై బలై లో నిమగ్నమయ్యారు, ముస్లిం మైనారిటీ పెద్దలు పిల్లలు పవిత్ర రంజాన్ అల్విదా అంటూ, తక్బీరే తశ్రీక్ పటిస్తూ వందలాది ముస్లిం సోదరులు ఈద్గా ల వద్ద ఈదుల్ ఫితర్ నమాజ్ లను ఆచరించి పవిత్ర రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మహాదేవపూర్ లోని మదిని ఈద్గా జామి మస్జిద్ ఈద్గా, తోపాటు కాలేశ్వరం అన్నారం, ఈద్గాలో వందలాది మైనార్టీలు, ఈదుల్ ఫితర్ నమాజ్ ఆచరించి, ప్రత్యేక ప్రార్థనల అనంతరం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

**ఈద్గాల వద్దకు ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు.**

పవిత్ర రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు ఈద్గాల వద్ద నిర్వహణ క్రమంలో, జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఈద్గాల వద్దకు చేరి ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక శుభాకాంక్షలు, తెలుపుతూ ఈద్ ముబారక్ అంటూ, ఎంతో ప్రేమ ఆప్యాయతను కనబరుస్తూ, మైనార్టీ యువకులు పెద్దలతో ప్రజా ప్రతినిధులు అలై బలై చేస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మహాదేవపూర్ మండల కేంద్రంలోని మదిన ఈద్గా, జామి మస్జిద్ ఈద్గావద్ద, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మాజీ పిఎసియస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, వామన్ రావు, కలికోట వరప్రసాద్, రాణి బాయి.మాజిఎంపిటిసిఆకుతోట సుధాకర్, ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్ వార్డ్ సభ్యులు గడ్డం స్వామి. శేఖర్. పొట్టు శైలజ వంశీకృష్ణ. పూసల హరీష్.ఈద్గాల వద్ద హాజరై మైనారిటీ సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల గెట్‌టు గెదర్

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో నేడు నిర్వహించనున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల గెట్‌టు గెదర్ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొనాలని కార్యక్రమ నిర్వాహకుడు రాసకట్ల బాలరాజు కోరారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి 1, 1ఏ ఇంక్లైన్‌లో పని చేస్తున్న సింగరేణి ఉద్యోగులు, పదవీవిరమణ పొందిన ఉద్యోగులు పాల్గొనాలని తెలిపారు. అందరు ఉద్యోగులు ఒకేచోట చేరితే పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకునే అవకాశం ఉందని, ఈ సదావకాశాన్ని ఉద్యోగులు, పదవీవిరమణ పొందిన ఉద్యోగులు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 9490378641లో సంప్రదించాలన్నారు.

## రెబ్బెన ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

**రెబ్బెన, మార్చి 21 (జనంసాక్షి):** రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం రోజు రెబ్బెన గవర్నమెంట్ హాస్పిటల్ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ సాదరంగా ఈద్ ముబారక్ తెలియజేశారు. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, సోదరభావానికి మరియు దాతృత్వానికి నిలువుటద్దమని, అల్లాహ్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా ఈద్గా వద్దకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి, పండుగ శుభాకాంక్షలు పంచుకుంటూ మతసామరస్యాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్ వార్డ్ మెంబర్ మద్దెల వరకిష్ణ, వినోద్ జైస్వాల్ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో శనివారం రంజాన్ పండగ వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామునే లేచి శుభ్రంగా తయారై, నూతన వస్త్రాలు ధరించి ఈద్గా మైదానల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెలరోజులు పాటు కటిక ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పేదలకు ఫిత్ర దానం చేశారు. మిత్రులకు ఖీర్ కుర్మా, సేమియా పాయసం తినిపించారు, బంధుమిత్రుల కు బిర్యాణి వంటకాలతో విందు ఇచ్చి అభిమానాన్ని చాటుకు న్నారు. హిందూ ముస్లిం బాయి బాయి అంటూ హిందూ సోదరులు ఈద్గా మైదానాల వద్దకు వచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, ఆలింగనం చేసి, అలైబలై ఇచ్చారు. బెల్లంపల్లి పట్టణంలో హనుమాన్ మాల ధరించిన స్వాము లు సైతం ఈద్గా మైదానాల వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్ష లు తెలిపి మతసామరస్యం చాటడం విశేషం. ఈద్గా మైదానాల వద్ద ప్రత్యేక నమాజుకు ఎలాంటి ఆటంకాలు జరుగకుండా కుమార్ ఆధ్వ ర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈద్ వేడుకల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్పి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**పాలకుర్తి, (జనంసాక్షి):** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలా వద్దకు వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ అప్యాయంగా రం జాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వహీద్ , సలీం, రాజ్మా హ్మద్, అబ్బాస్‌ఆలీ, మహమూద్. సర్వర్ ఖాన్. యాకూబ్. పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

**గూడూరు, (జనంసాక్షి):** అటవీ జలాశయాలు, నాణ్యతనను కాపాడటానికి అటవీ శాఖ కట్టుబడి ఉందని ఫారెస్ట్ డిస్టిక్ ఆఫీసర్ బత్తుల విశాల్ అన్నారు.పర్యావరణ సమగ్రతకు సుస్థిర ఆర్థిక శ్రేయస్సుకు మధ్య ఉన్న విడదీయారని సంబంధాన్ని అడవులు ఆర్థిక వ్యవస్థ అనే ప్రపంచం థీమ్ కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో వన్యప్రాణి సంరక్షణ విభాగం తమ పరిధిలోని రేంజ్‌లలో సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి కార్యక్రమాలతో మార్చి21 2026న అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్నిడి ఆర్ఓలు మాదవి, శ్రీనివాసన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బత్తుల విశాల్ హాజరై అటవీ శాఖ అధికారులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలలో ప్రజల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో విద్యా ప్రచారం, పర్యావరణ సున్నిత ప్రాంతాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాలు,సిబ్బంది యూనిఫామ్ తో బ్యానర్లతో విధుల గుండా కవాతు అడవుల పర్యావరణ, ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.

**భీమునిపదం జలపాతం వద్ద పరిశుభ్రత కార్యక్రమం.**

గూడూరు రేంజ్ పరిధిలోని పర్యావరణ పర్యాటక ప్రదేశమైన భీమునిపదం జలపాతం వద్ద 21 మార్చి 2026న పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. రేంజ్ స్థాయి అధికారుల నేతృత్వంలో అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది,అటవీ జలాశయం, దాని పరిసర ప్రాంతాలలో పేరుకుపోయిన వ్యర్థాలను సిబ్బందితో కలసి సేకరించారు. ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ పారెస్ట్ ఆఫీసర్ బత్తుల విశాల్ మాట్లాడుతూ .. 1967 తెలంగాణ అటవీ చట్టం ప్రకారం తమకున్న బాధ్యతలకు విస్తృత పర్యావరణ పరిరక్షణ విధులకు అనుగుణంగా, అటవీ జలాశయాలు పర్యావరణ పర్యాటక ప్రదేశాల పర్యావరణ నాణ్యతను కాపాడటానికి అటవీ శాఖ కట్టుబడి ఉందని, వేట నిరోధక వ్యూహంలో భాగంగా వేట నిరోధక ఆపరేషన్ "ఉచ్చును పట్టుకోండి" కార్యక్రమం నిర్వహించి క్షేత్రస్థాయి సిబ్బంది అటవీ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో తీగ ఉచ్చులను స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం వీటిని కలిగి ఉండటం ,ఉపయోగించడం నేరమని తెలిపారు.ఈకార్యక్రమంలో డి ఆర్ ఓ లు మాదవి, శ్రీనివాసన్, బిట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.




# వృద్ధురాలి మెడలో నుంచి బంగారం అపహరణ



**పాలకుర్తి, (జనంసాక్షి):** వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయిన సంఘటన మండలంలోని బమ్మెరలో శుక్రవారం సాయం త్రం జరిగింది. శనివారం మీడియాతో ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బమ్మెర గ్రామానికి చెందిన మానుపాటి సోమనర్సమ్మ అనే వృద్ధురాలు ఆవులను తీసుకొని గ్రామంలోని దుర్గమ్మ గుడి వెనుకాల మేపుతోంది. మరో పక్క అవులకు మేతకోసం గడ్డిని కోస్తుండగా. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి మాట మాట కలిపి ఆమె మెడలోని బంగారు గోలుసును లాక్కున్నాడు. అప్పటికే అతని అనుచరుడు మోటార్ సైకిల్ వాహనంతో రెడీగా ఉండటంతో ఆదే మోటార్ సైకిల్ పై పారిపోయారు. బంగారం గొలుసు లాక్కుని పోవడంతో సోమనర్సమ్మ బోరున విలపించింది. ఆమె నేరుగా ఇంటికి వెళ్లి హైదరాబాద్ లో ఉన్న తన కుమారుడుకి ఫోన్లో జరిగిన ఘటన వివరించింది. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జానకిరాంరెడ్డి సందర్శించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. భాదితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైన అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై పవన్ కుమార్ కోరారు.

# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ అందని ద్రాక్షలాగా ఉంది

## ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను రమేష్



**చెన్నారావుపేట, మార్చి 21 (జనంసాక్షి):** విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ అందని ద్రాక్షలాగా ఉందని ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను రమేష్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ సంస్థలు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్య రంగానికి సరిపోదన్నారు. 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లేనని 2026-27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22 శాతం మాత్రమేనన్నారు. 2025-26 ఆర్థిక సంఘంలో 7.6 శాతం కేటాయించగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22 శాతం మాత్రమే ఈ రెండు బడ్జెట్లలో వ్యత్యాసం కేవలం 0.6శాతం మాత్రమే ఉందన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారం గానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రతిపాదన చేసి విద్యా రంగానికి మళ్లీ వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, మార్చి 21 (జనంసాక్షి):** మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకుని మండలంలోని తన స్వగ్రామమైన అమీనాబాద్ గ్రామంలోని మసీదులో ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట వేస్తుందన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు కానుకలను కూడా అందించినట్లు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ దార రంజిత్, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, వార్డు సభ్యులు మురహరి శంకర్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, సయ్యద్ హైమద్, మౌలానా, దస్తగిరి, అన్వర్, ఊరుగొండ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మదీనా మసీదులో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ త్యాగానికి, దయకు, శాంతికి నిదర్శనం అన్నారు. మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పేలా మనమంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, కాడారి సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, ముడుసు శ్రీకాంత్, సొసైటీ మాజీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, వార్డు సభ్యులు అమ్మరాశి మహేందర్, పోతరాజు కొమురయ్య, మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, ఉపాధ్యక్షులు షేక్ నబీ, కమిటీ సభ్యులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ షేక్ దస్తగిరి, షేక్ అన్వర్, యూసఫ్, అల్లావల్లి, లాలూ, కరీం, యాకూబ్, నూరుల్లా పాషా, పెద్ద కరీం, పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నేతలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా గణపురం మండలం ఎస్సై గా నూతన బాధ్యతలు చేపట్టిన బి అశోక్ ను శనివారం లక్ష్మారెడ్డి పల్లి సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ మొగిలి శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కాంతాల సమ్మిరెడ్డి, మొగిలి ఓదెలు, ఓరుగంటి కుమార్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. 0

# ముస్లిం సోదరులకు కానుకల అందచేత




**పాలకుర్తి, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం సోదరులకు రంజాన్ పండుగకు కానుకలను (తోఫా)ను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ సరస్వతీ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మసీదులో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి, పెద్దవంగర. తొర్రూరు మం లాల ముస్లీం సోదరులకు కానుకలను తహసీల్దార్ సరస్వతీ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 500 బ్యాగులను కానుకలను ప్రభుత్వం అందచేయగా పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, నాయకులు మదార్, సలీం. తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



**గోవిందరావుపేట (జనంసాక్షి):** గోవిందరావుపేట మండలంలోని. బాబర్, అక్బర్ గార్ల ఆధ్వర్యంలో, రెండు జమా మసీదుల్లో, ఈరోజు రంజాన్ పండుగను పురస్కరించుకొని, ముస్లిం సోదరులు, రెండు మసీదుల్లో ,మోన్ సాబ్ ( మత గురువు)ల ఆధ్వర్యంలో, పవిత్ర ఖురాన్ చదివి , నమాజ్ చేశారు, అనంతరం ఒకరికొకరు అలైబలై తీసుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అనంతరం, ముస్లిం కుటుంబ సభ్యులు , బంధుమిత్రులకు, ఇంటి చుట్టుపక్కల వారికి , సేమ్యా, లు, అందజేసి, రంజాన్ వేడుకలు ఘనంగా చేసుకున్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**పాలకుర్తి, మార్చి 21(జనంసాక్షి):** మండలంలోని గూడూరులో లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా క్లబ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. పాలకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా చారగొం డ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అనతి కాలంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంతో పాటు వృద్దులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ చేశారని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి క్లబ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ మాచర్ల స్వరూప- పుల్లయ్య. లయన్ సభ్యులు శీలా చంద్రశేఖర్, ఎర్రబెల్లి రాఘవరావు, బర్రె వెంకన్న. రాపాక విజయ్, జైపాల్ రావు. నాగమల్ల సోమన్న, నంగునూరి రవీందర్, చిదురాల మహేందర్, ఇమ్మడి దామోదర్, గజ్జి సంతోష్. వీరమనేని వెంకటేశ్వరరావు. దేవసాని కృపాకర్. పన్నీరు సారంగపాణి. అల్లాడి వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో రోడ్డు ప్రమాదం

### బైక్-కారు ఢీకొని ఇద్దరికి గాయాలు



**భీమదేవరపల్లి (జనంసాక్షి) :** మండలంలోని ముల్కనూరు ప్రధాన రహదారి బ్రిడ్జి పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ముల్కనూరు నుంచి హుస్నాబాద్ వైపు వెళ్తున్న బైక్‌కు ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన సంతోష్ ఎడమ కాలు విరిగినట్లు సమాచారం.మరోవ్యక్తి రఘుకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ముల్కనూరు 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్,పైలెట్ సంపత్ సహాయంతో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాధితురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ పరామర్శ



**మొగుళ్ళపల్లి (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన పడిదల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతి చెందిన పడిదల సమ్మక్క పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ, పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల రమేష్, రాస ప్రశాంత్, రావిశెట్టి రమేష్, దేవునూరి కుమారస్వామి, కుటుంబ సభ్యులు పడిదల స్వామిరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– బంగారు మహేష్



**బచ్చన్నపేట, మార్చి 21 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 23న నిర్వహించనున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బంగారు మహేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ, యువతకు నిరుద్యోగ భృతి ఉద్యోగావకాశాలు, మహిళలకు భద్రత మరియు సంక్షేమ పథకాలు వంటి అనేక హామీలను ప్రకటించిన ప్పటికీ, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు లో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి మాట తప్పిందని, రైతులకు ఎకరానికి రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఇవ్వాల్సిన మొత్తం ఎకరాకు 18,000 చొప్పున రావలసిన రైతు భరోసా డబ్బులను ఇప్పటి వరకు విడుదల చేయకుండా ఎగ్గొట్టిందని తీవ్రంగా విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాల్లో ఇట్టి పెండింగ్ రూపాయలు 18,000 జమ చేయాలని డిమాండ్ చేశారు.యువతకు, అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని, పెళ్లయిన అమ్మాయిలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా వాటిని అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. అదేవిధంగా అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తోందని, ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకునేలా ఒత్తిడి తేవడానికే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన

### మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క



**గంగారం (జనంసాక్షి):** ములుగు నియోజకవర్గం గంగారం మండలం లోని దుబ్బ గూడం లోని జనగం పాపారావు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా మండల గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం లక్ష్యం

### మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్



**స్టేషన్ ఘనపూర్, మార్చి 20 (జనంసాక్షి) :** స్టే ఘనపూర్ మున్సిపల్ పరిధిలోని శివునిపల్లి, స్టేషన్ ఘన్పూర్, చాగల్లు ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్(సన్నీ), అన్నా రు.చైర్మన్ వినయ్ ఆధ్వర్యంలో చాగల్ మంచినీళ్ల బావి దగ్గర నుండి కమ్మరి పేటకు వెళ్లేదారిలోచెట్లు తొలగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ విపరీతంగా పెరిగి చెట్లపై కోతులు ఉండడం తో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, దానిని దృష్టిలో ఉంచుకొని రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో 9వ వార్డు కౌన్సిలర్,సౌదర పెల్లి సంపత్ రాజ్, అదేవిధంగా ఏడో వార్డ్ కౌన్సిలర్ అన్నెపు సుమలత కుమార్ కమ్మరిపేట ప్రజలు తదితరు లు పాల్గొనడం జరిగింది.

## స్టార్టర్ తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు



**స్టేషన్ ఘన్పూర్ (జనంసాక్షి):** చిల్పూర్ మండలంలోని కృష్ణాజి గూడెం గ్రామంలో అకారణంగా తానా వ్యవసాయ భూమి స్టార్టర్ ను సాదం రాజకుమార్ అనే వ్యక్తి దొంగిలించడం జరిగిందని బాధితుడు సాధన కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాధం కనుకయ్య మాట్లాడుతూ మా వ్యవసాయ బాయి దగ్గర సాధం రాజ్ కుమార్ స్టార్టర్ దొంగలించడని, అట్లాగే ఆరు నెలల క్రితం పైపులను కూడా నరకడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విష యమై ఈరోజు, ఆరోజు కూడా పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వడం జరిగిందిని కానీ పోలీసులు అధికారులు ఎలాంటి చర్యలుతీసుకోవడం లేదని అన్నారు. పశువులకు నీళ్లు లేవని స్టార్టర్ ఇప్పియ మని స్టేషన్ కు పోతే రెండు మూడు రోజుల తర్వాత ఇప్పిస్తా అని పోలీసులే బాధితుల పై సీరి యస్ అవుతున్నారని , ఎన్నిసార్లు బ్రతిమిలాడిన పట్టించుకో వడం లేదు దయచేసి పై అధికారుల స్పందించి పోలీస్ వారిదే తమ స్టార్టర్ ఇప్పిం చి మాకు న్యాయం చేయాలని పై అధికారులకు విన్నపంచుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కుడా చైర్మన్



**పరకాల, మార్చి 21 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో శనివారం రోజున పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ మానవాళికి శాంతి, ప్రేమ, త్యాగ నిరతిని చాటిచెబుతుందని కొనియాడారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆచరించిన ఉపవాస దీక్షలు సమాజంలో క్రమశిక్షణను, పేదలకు చేసే దానధర్మాలు సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వంలో తెలంగాణలో మత సామరస్యం వెల్లివిరుస్తోందని, నియోజకవర్గ ప్రజలందరూ ఐక్యంగా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. సమాజంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

## ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



**గూడూరు, (జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని మండలంలోని చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని పాకాల వాగు వద్ద ఉన్నటువంటి ఈద్గాల్ లో నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్భంగా దువా ప్రార్ధనలో పాల్గొన్న మత గురువు మాట్లాడుతూ మనిషి తన జీవితంలో ఎవర్ని మోసం చేయకుండా నిజాయితీగా బ్రతకాలని, భారతదేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థన కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ టెంట్ వేయించి ఈద్గా పరిసరాలను శుభ్రం చేయించడానికి ముస్లిం సోదరులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను మండలం ముస్లిం కమిటీ తరుపున వాంకుడోత్ కొమ్మాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముస్లిం మండల కమిటీ అధ్యక్షులు అంజు,కోశాధికారి మహమ్మద్ రహీం,సలీం,రహీం, పాషా, ఖాసీం కమిటీ సభ్యులు మండల ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన

## తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్, సీడ్స్.. నాగుర్ల వెంకటేశ్వర్లు



**ఆత్మకూర్, (జనంసాక్షి):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పెస్టిసైడ్స్ , ఫర్టిలైజర్స్, సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు శనివారం గూడెప్పాడు బాబు మియా నివాసం లో ముస్లిం సోదరులకు హృదయపూర్వక 'ఈద్ ముబారక్' తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ మానవాళికి శాంతి, ప్రేమ త్యాగ నిరతిని చాటిచెబుతుందని కొనియాడారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆచరించిన ఉపవాస దీక్షలు సమాజంలో క్రమశిక్షణను, పేదలకు చేసే దానధర్మాలు సామాజిక సమానత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వంలో తెలంగాణలో మత సామరస్యం వెల్లివిరుస్తోందని, నియోజకవర్గ ప్రజలందరూ ఐక్యంగా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. సమాజంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్సండ్ల సదానందం,పత్రిక మిత్రులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతయే..మా మొదటి ప్రాధాన్యత

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**బోథ్, (జనంసాక్షి):** మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయం ఆగా పోలీసులను సంప్రదించాలని,మహిళల భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు సంబంధించి నూతనంగా నిర్మించిన విశ్రాంత గదిని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో గంజాయి, గుడుంబా, రాయితీ బియ్యం, పశువుల అక్రమ రవాణా పై దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఒ విధానాన్ని అమలు చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు. స్టేషన్లో రికార్డులను ఎప్పటికప్పుడు సమీకరణ జరగాలన్నారు. కార్యక్రమం లో ఆదిలాబాద్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి, సీఐ గురు స్వామి, ఎస్ఐలు పురుషోత్తం, సంజయ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలి

## మాలోత్ గాంధీ బాలాజీ నగర్ సర్పంచ్



**గోవిందరావుపేట (జనంసాక్షి):** మండలంలో బాలాజీ నగర్ పంచాయతీ పరిధిలోగల రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని సర్పంచ్ మాలోత్ గాంధీ అన్నారు. శనివారం బాలాజీ నగర్ గ్రామంలో రహదారుల నిర్మాణాన్ని మీడియాకు చూపిస్తూ మాట్లాడారు. తాతయ్య పల్లి నుండి బాలాజీ నగర్ వరకు భూమి కిలోమీటర్ల మీద గతంలో వేసిన బిటి నిర్మాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాత్రి వేళల్లో గుంతలలో ప్రయాణం చేయడం ప్రమాదకరంగా ఉందని అన్నారు. అదేవిధంగా బాలాజీ నగర్ నుండి గుండ్ల వాగు చంద్రు తండా గుండా ఏడి కిలోమీటర్ల బీటీ రహదారి వేసినట్ల యితే ప్రయాణానికి వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుం దని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అయంలో పాపయ్యపల్లి, బాలాజీ నగర్ గ్రామాల నుంచి చందు తండా వరకు రెండు కోట్ల 73 లక్షల రూపాయల మంజూరైనది. ఆనాడు ఆ గ్రామాలకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టులను పనులు కూడా చేశారు. దుంపెల్లిగూడం, రాంనగర్, బాలాజీ నగర్, పాపయ్యపల్లి, లక్ష్మీపురం కర్లపల్లి, గ్రామపం చాయతీలలో ఉన్న గ్రామాలకు వెళ్లే రహదారిని అధికారులు సర్వే చేసి సుమారు 6 కోట్ల వ్యవధి అంచన వేశారని ఆయా గ్రామాలలో గ్రామ ప్రజలు అన్నారు. నేటి వరకు మంజూరు కాలేదు ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తే 6 గ్రామపంచాయతీలకు అన్ని గ్రామాల ప్రజలకు రైతులకు ఉపయోగములోకి వస్తుందని గ్రామాల ప్రజలు కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర లక్ష్మణ్, నరసింహ పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**చిట్యాల, మార్చి 21 (జనంసాక్షి):** మండలంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు మజీదులలో ప్రార్థనలు చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కొసరే ఏ మసీద్ ఆవరణలోని ఈద్గా మైదానంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులందరూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం 30 రోజుల కఠోర ఉపవాస దీక్ష విరమించుకొని రంజాన్ ఈద్గాలో నమాజ్ ప్రార్థన చేసుకుని ఆప్తులను స్నేహి తులను కలుసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియ జేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్ష, కార్య దర్శులు, అజ్మత్ మియా, హైదర్ పాషా, ఉపాధ్యక్షుడు షఫీ పాషా, జాయింట్ సెక్రెటరీ అక్బర్, ట్రెజరర్ హుస్సేన్, ఆరిఫ్, సాజిత్, మహమూద్ అల్లి పాషా, హైమద్, పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగాపూర్ మండలం చిం చొలి(బి) గ్రామానికి చెందిన పల్లెర్ల పెద్ద సాయన్న (60)అను వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు ఆర్థిక పరిస్థితి బాగాలేక మద్యానికి బానిసై తాగిన మత్తులో గ్రామ శివారులోని పాత 44 పక్కన ఆర్టీఒ ఆఫీస్ వెళ్ళు దారిలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పల్లెర్ల నర్సవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతు న్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు ఒకరు దుబాయిలో ఉండగా, ఇంకొకరు నిర్మల్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**మంగపేట మార్చి 21(జనంసాక్షి) :** రంజాన్ వేడుకలను ముస్లీంలు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ప్రారంభం నుండి నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీంలు శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో శనివారం రంజాన్ పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మంగపేట, కమలాపురం, రాజుపేట పరిసర ప్రాంతాలలోని తదితర గ్రామాలలో ఉన్న మసీదులలో ఆయా ప్రాంతాల ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఉదయాన్నే లేచి పవిత్ర స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి తమ తమ సమీపంలోని ఈద్గా కు చేరుకుని ముస్లిం మత గురువుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడు ఆలోచనలు, అధర్మం, అసత్యం లాంటివి నియంత్రించుకునే విధంగా ఉపవాసదీక్షలు చేసి అల్లాను కొలువడమే రంజాన్ మాసం ప్రాముఖ్యత అని ముస్లిం పెద్దలు తెలిపారు. ప్రజలు అంతా సుభిక్షంగా, కలిసిమెలిసి, సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో జీవించాలని ప్రార్థనలు చేసినట్లు ముస్లీం పెద్దలు తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ హిందూ సోదరులు సైతం ముస్లిం సోదరులు కలిసి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కొత్తకొండ గ్రామ అభివృద్ధికి

## కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ



**భీమదేవరపల్లి (జనంసాక్షి):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు,కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ను కొత్తకొండ గ్రామ సర్పంచ్ గ్రామ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి అందించిన సహకారా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తకొండ గ్రామంలో ఇప్పటికే 5 హైమాస్ట్ లైట్లు, 2 బోర్లు, రూ.15 లక్షల సీసీ రోడ్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అదనంగా మే నెల బడ్జెట్లో మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రసూల్‌పల్లి, రంగయ్యపల్లి గ్రామాల్లో కూడా రూ.15 లక్షల సీసీ రోడ్ల పనులు ఈ నెలలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకు ంటామని పేర్కొన్నారు.మిగతా అభివృద్ధి పనులకు కూడా మే నెలలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి బండి సంజయ్ కుమార్‌కు గ్రామ సర్పంచులు, కృతజ్ఞతలు తెలిపారు.

# చలో పౌరదేవి పాదయాత్ర

**సారంగాపూర్, (జనంసాక్షి):** మహారాష్ట్రలోని వాషిమ్ జిల్లాలో ఉన్న పౌరదేవి, బంజారా కమ్యూనిటీకి అత్యంత పవిత్రమైన క్షేత్రం, దీనిని "బంజారాల కాశీ" అని పిలుస్తారు. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుండి బంజారా భక్తులు, ముఖ్యంగా సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష తీసుకున్నవారు, ఉగాది నుండి శ్రీరామనవమి వరకు దాదాపు 200 కిలోమీటర్ల పాటు కాలినడకన పౌరదేవికి చేసే కఠోర యాత్రకు బయలు దేరారు.శనివారం సారంగాపూర్ కొట్ల బీ శాంతినగర్ సేవాలాల్ స్వాములు పాదయాత్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమ ములో తేజునాయక్ పూజారి దేవదాస్ తదితరులు ఉన్నారు.



# పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సీఎం సహాయ నిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మంజూరు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి టౌన్, రూరల్ మండలంలోని 63 మంది లబ్ధిదారులకు రూ.17,45,000ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను, గణపురం మండలంలోని 58 మంది లబ్ధిదారులకు రూ.23,96,000ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల్లో 88 మంది లబ్ధిదారులకు రూ.28,44,000ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంలాంటిదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ ఇళ్లు కట్టిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ బొడ్డు అశోక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గ వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని,కి అలయ్-బలాయ్ ఇచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 21 (జనంసాక్షి):** ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ(ఈద్-ఉల్-ఫితర్) వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శనివారం గ్రామాలలో ఉన్న ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా, మసీదుల వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ మత పెద్దలు ఖురాన్ లోని ప్రవచనాలను ఉపదేశించారు. తదనంతరం ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక నమాజ్ ను చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు, బంధువులకు జకాత్ పేరిట దుస్తులు, డబ్బులు, పాయసాన్ని పంచిపెట్టారు. జల్లి గ్రామంలో మసీదు వద్ద జరిగిన ప్రార్థనలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డిలు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మసీదు ఇమాం సాబ్ మహమ్మద్ ఎజాస్, ముస్లిం పెద్దలు మహమ్మద్ అయ్యుం, మహమ్మద్ రఫీ, మహమ్మద్ అబ్దుల్ గఫార్, నిజాముద్దీన్, వహీద్, జావీద్, భాష, అంకూస్, ఖయాజ్, వసీమ్ అక్రమ్, సలీం, అక్రమ్, యాకుబ్ పాషా, షరీఫ్, రఫీ, సుభాన్, యాసీన్, రియాజ్, సైఫుల్ల, సాబీర్, సాదిక్, అజీమ్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు దర్గా పీఠాధిపతికి శుభాకాంక్షలు తెలిపిన గద్దం యుగంధర్



**వరంగల్ ఈస్ట్, మార్చి 21 (జనంసాక్షి):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉర్సు మాషిక్ రబ్బాని దర్గా లో పీఠాధిపతిలు ఉబేద్ బాబా కి ,నవీన్ బాబా కి వరంగల్ 40 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గద్దం యుగంధర్ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు రంజాన్ సందర్భంగా ముస్లింలు చేసే దీక్ష ఎంతో పవిత్రమైనదని గొప్పదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకుముందు ముస్లిం సోదరులతో యుగంధర్ అలాయ్ బలాయి తీసుకొని వారికి కూడా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, జమీల్ , రఫిక్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లను పట్టుకున్న ఆత్మకూరు పోలీసులు



**ఆత్మకూరు, (జనంసాక్షి):** ఆత్మకూరు మండలం కామారం గ్రామం లో ఆత్మకూరు పోలీస్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, కామారం గ్రామం వెలుపల ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి, అక్రమ జూదంలో పాల్గొంటున్న వ్యక్తులపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు: బొట్ల సిరెందర్,తండ్రి పేరు: సమయ్య, వయస్సు: 40 సంవత్సరాలు,నివాసం: చిన్నకొడపాక గొట్టిముకుల సందీప్, తండ్రి పేరు: సారంగపాణి, వయస్సు: 28 సంవత్సరాలు,వృత్తి: వ్యాపారం, నివాసం,గూడెప్పాడు వారి వద్ద నుండి కింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు:52 పేకాట ముక్కలు రూ.1,080/- నగదు రెండు మొబైల్ ఫోన్లు పోలీసు బృందాన్ని గమనించిన నలుగురు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు. వారిని ఈ విధంగా గుర్తించారు: తక్కళ్ళపెల్లి చిరంజీవి,తండ్రి పేరు: మొత్తం ఆరుగురు నిందితులలో, ఇద్దరిని అరెస్టు చేశారు. నలుగురు పరారీలో ఉన్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో, జూద చట్టం సెక్షన్ 9(1) కింద, క్రైమ్ నం. 45/2026 గా ఒక కేసు నమోదు చేయబడింది.

## 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**నర్సంపేట (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని 26వ వార్డు అభివృద్ధిలో భాగంగా బుధవారం పలు నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. వార్డు పరిధిలోని జయశ్రీ టాకీస్ గల్లీ, స్వీట్ హౌస్ ఫారెస్ట్ ఆఫీస్ నుండి పెద్ద కాల్వ వరకు సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులను స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ . కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులను ఆధునీకరిస్తున్నామ ని తెలిపారు. పనుల నిర్వహణలో కాంట్రాక్టు ఏజెన్సీలు కచ్చితమైన నాణ్యత ప్రమాణా లు పాటించాలని ఆమె ఆదేశించారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు కొమ్మ స్వరూప, గుండెబోయిన శివకోటి, బండి వేణు, వేల్పుల శ్రీను, దోనాల రవి, కొమ్ము వీరస్వామి, అడప రాంబాబు, చల్ల కర్ణాకర్, బోయ యాకేందర్, కీర్తి శివ, నాడెం సందీప్, మనగాని సాంబయ్య, దొర్నాల శ్రీధర్, , శ్రీను, అశోకు తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావానికి ప్రతీక రంజాన్

### మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్



**పరకాల, మార్చి 21(జనంసాక్షి):** పవిత్ర రంజాన్ సందర్భంగా పరకాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగను తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యంతో నిర్వహిస్తోందన్నారు. అలాగే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముస్లింలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. వారితోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య-విద్యాసాగర్,పట్టణ అధ్యక్షులు మరియు 19 వ వార్డు కౌన్సిలర్ కొయ్యాడ శ్రీనివాస్,పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత-రామకృష్ణ,కౌన్సిలర్లు గూడెల్లి సదన్న,బండి శ్రీధర్,పాలకుర్తి శ్రీనివాస్, అల్లె దశరథం, సమన్వయ కమిటీ సభ్యులు మేరుగు శ్రీశైలం,పసుల రమేష్,పోరండ్ల వేణు,మడికొండ శీను,మడికొండ సంపత్,ఒంటేరు శ్రావణ,ఎండీ రంజాన్ ఆలీ, మంద నాగరాజు,పబ్బు శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన 'గోగుల'

### రూ.10 వేల 116 అందజేత



**చెన్నారావుపేట, మార్చి 21 (జనంసాక్షి):** ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి రూ. 10వేల 116లను విరాళంగా అందించారు. మండలంలోని గొల్లపల్లి గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నామని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన రూ. 10 వేల 116లను విరాళంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దీంతో గ్రామ యువకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడే..

**ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ ,కేవీపీస్ ,సీఐటీయూ, పిఏజిఎస్ , ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 21(జనంసాక్షి ):** తెలంగాణ రాష్ట్రంలో మార్చి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3.24.234 లక్షల కోట్లు బడ్జెట్ను విడుదల చేసింది ఇది కేవలం అంకెలకు మాత్రమే పరిమితం అయింది, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల సరిపడని బడ్జెట్ ల కనబడుతుంది, కార్మిక కర్షక దళిత గిరిజన విద్యార్థి విభజన వ్యతిరేక బడ్జెట్ ల కనబడుతుందని కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాలు డివైఎఫ్ఐ, కెవిపిఎస్, సిఐటియు, పిఏజిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువతకు




మరోసారి మొండిచేయి చూపించడం ద్వారా ఇది ప్రజా ప్రభుత్వం కాదు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని స్పష్టంగా కనిపిస్తోందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని, నిరుద్యోగ యువతకు వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను సమయానుసారంగా భర్తీ చేయడానికి కొత్త జాబ్ క్యాలెండర్,ఉన్నత విద్యనభ్యసించిన ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు నిరుద్యోగ భృతి,స్వయం ఉపాధి కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరించి కూడా యువతకు నిధులు కొరత సాకుతో లబ్ధిదారులకు సహాయం కేటాయించకపోవడం దారుణమన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక లోకానికి ఉపయోగపడే విధంగా లేదని ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికుల జీతాలకే సరిపడే చెట్లు కొనబడట్లేదని కార్మిక కర్షకులకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దళితులకు ఉపయోగపడే విధంగా కనబడట్లేదు అని అన్నారు.



## వంగర గ్రామ అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షులుగా గజ్జల సురేష్

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తా గజ్జల సురేష్...

**భీమదేవరపల్లి, మార్చి 21(జనం సాక్షి) :** మండలంలోని వంగర గ్రామంలో శనివారం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం ఘనంగా నిర్వహించబడగా, గ్రామస్థుల సమక్షంలో ఏకగ్రీవంగా గజ్జల సురేష్ను సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలు సౌహార్ద వాతావరణంలో జరగడం గ్రామంలో ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,సంఘం సభ్యులు మాట్లాడుతూ గజ్జల సురేష్కు సంఘంపై ఉన్న నిబద్ధత, సామాజిక సేవ పట్ల ఉన్న ఆసక్తి ప్రజలతో కలిసిమెలిసి పనిచేసే స్వభావం దృష్ట్యా ఆయన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని తెలిపారు.గ్రామ అభివృద్ధి,సామాజిక ఐక్యత, యువతలో చైతన్యం పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గజ్జల సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన గ్రామ ప్రజలకు,సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.డా.బి.ర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా కృషి చేస్తానని గ్రామంలోని ప్రతి వర్గాన్ని కలుపుకుంటూ సంఘాన్ని ముందుకు నడిపిస్తానని చెప్పారు. గ్రామ సమస్యల పరిష్కారం,విద్యా ప్రోత్సాహం,సామాజిక చైతన్యం పెంపొందించడంలో తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జి వెంకటస్వామి,కండె రమేష్,కదిరే బాబు,కండె సంజీవ్, కండె చక్రపాణి, రవీందర్, కుమార్, బాబు, గ్రామ పెద్దలు,అంబేద్కర్ సంఘం సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజ్జల సురేష్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 23న గిరివాణి

**ఏటూరునాగారం, మార్చి 21(జనంసాక్షి) :** ఈ నెల 23వ తేదీన సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం లో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 23వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంచాయతీ ఉద్యోగులను తొలగించే అధికారం కొత్త సర్పంచులకు లేదు



**బచ్చన్నపేట, మార్చి 21 ( జనం సాక్షి):** గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న ఉద్యోగులను ( మల్టీ పర్పస్ వర్కర్లు) తొలగించే అధికారం కొత్తగా వచ్చిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు లేదని పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు జారీ చేసారని పంచాయతీ ఉద్యోగుల సంఘం, జేఏసీ జనగామ జిల్లా అధ్యక్షులు మల్లాచారీ, జేఏసీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్, జనగామ జేఏసీ జిల్లా కార్యదర్శి మురళి, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనీయర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజులు వెల్లడించారు. శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి కారణాలు లేకుండానే ఎంపీడబ్ల్యూ కార్మికులను తొలగిస్తూ, కొత్త వారిని నియమిస్తున్నట్లు తీర్మాణాలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో కమీషనర్ దృష్టికి తీసుకెల్లామని, వారు వెంటనే శుక్రవారం సాయంత్రం ఉత్వర్వులు జారీ చేశారని చెప్పారు. బహుళ ప్రయోజన కార్యకర్తలను తొలగించే అధికారం పాలక వర్గాలకు లేదని స్పష్టం చేశారని తెలిపారు. వారికి వేతనాలు అందించే విషయంలో స్పష్టమైన వైఖరి అవలంబించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారని అన్నారు. ఎంపీడబ్ల్యూ వర్కర్ల వివరాలన్నీ ఈ పంచాయతీ వెబ్సైట్, ఐఎఫ్ ఎంఐ ఎస్ నమోదు చేయడం జరిగిందని స్వయంగా కమీషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారని వారు వెల్లడించారు. జనగామ జిల్లాలో కొందరు అత్యుత్సాహంతో ఎంపీడబ్ల్యూలను తొలగించినట్లు తీర్మాణాలు చేసి జిల్లా కలెక్టర్, డీపీవోలకు పిర్యాదు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, ఆది సరైన పద్దతి కాదని వారు సూచించారు. కార్మికులను ఆకారణంగా తొలగించే పద్ధతికి స్వస్తి పలుకాలని వారు కోరారు. పై సూచనలను నిర్లక్ష్యం చేసిన వారిపై తీవ్రంగా పరిగణించి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ ఉత్వర్వుల్లో పేర్కొన్నారని వారు వెల్లడించారు. వారి వెంట నాయకులు గూడూరుభాస్కర్, కాళ్ల ప్రబాకర్, కొమురెల్లి శ్రీనివాస్, మల్లేశ్, బాల్నర్సయ్య, రమేశ్, పాషా, నాగయ్య, బాబుగౌడ్, వెంకన్న,రామచంద్రం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## 6 గ్యారంటీలు, 420 హామీలకు పాడే కట్టిన బడ్జెట్

**బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి**



**మొగుళ్ళపల్లి మార్చ్ 21 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన (2026 2027) వార్షిక బడ్జెట్ 6 గ్యారంటీలు, 420 హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాడే కట్టిందని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అది అంకెల గారడి మాత్రమేనని, ఇది ప్రజలను వంచించే దగా బడ్జెట్ అని విమర్శించారు. తులం బంగారం హామీ తుస్ అయిందని, ప్రతి నెల రూ.2,500ల ఊసే లేదని ఎద్దేవా చేశారు. రైతు భరోసా రెండు విడతలు ఎగ్గొట్టారని, కౌలు రైతులు, కూలీల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. రూ.5 లక్షల భరోసా కార్డుకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం చేతకాక మళ్లీ రూ. లక్ష కోట్ల అప్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గుచేటని మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిధులపై ఆధారపడడం తప్ప..రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా ఏమి చేసింది లేదని విమర్శించారు. విద్యాశాఖకు 16 శాతం నిధులు ఇవ్వాలని కమిషన్ చెబితే కేవలం 8 శాతానికే పరిమితం చేశారని గుర్తు చేశారు. బీసీలకు 4 శాతం కేటాయింపులు చేయడం వారిని అవమానించడమేనని, ఎస్సీ, ఎస్టీలకు సైతం అన్యాయం జరిగిందని మల్లారెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. దావోస్ గ్లోబల్ సమ్మిట్ పేరుతో లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చామని చెబుతున్న ఆర్థిక మంత్రి ఆ వివరాలను వెల్లడించే దమ్ముందా? అని ఆయన సవాల్ విసిరారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 21 (జనంసాక్షి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల పట్టణంలోని రైలే స్టేషన్ నుండి శ్రీనివాస్ థియేటర్ వరకు రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో మొదటి స్థానంలో నిలపడమే నా లక్ష్యమని అన్నారు. గతంలో జరగని రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు తన హయాంలో జరగడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తూన్న వివిధ శాఖల అధికారులకు, వ్యాపారస్తులకు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన మంత్రి



**మంచిర్యాల ప్రతినిధి , మార్చి 21 (జనంసాక్షి) :** పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ముస్లిం మైనార్టీలను పట్టించుకోలేదని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నాడు మంచిర్యాల జిల్లా చెన్నూరు లో పర్యటించిన మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కుట్టు మిషన్లు ఆర్థికంగా చేయూత కు తోడ్పాడునందిస్తాయన్నారు. మైనార్టీల అభివృద్ధికోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ప్రభుత్వం 2026 రాష్ట్ర బడ్జెట్ లో ఇందిరమ్మ ఇళ్లకు రూ. 5వేల కోట్లు కేటాయించిందని తెలిపారు .సొంత జాగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**తొర్రూరు, మార్చి 21 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లే ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ , వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్ 16 వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, జమా మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్, మైనోద్దీన్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమినుల్ ఇస్లాం, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ ఇజాస్, మహమ్మద్ అబ్దుల్ గని, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ జలీల్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జలీల్, మహమ్మద్ నదీమ్ పాషా, మహమ్మద్ యూసుఫ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ రషీద్ వీరితోపాటు వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.